వైఎస్ఆర్ కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 11 ఏప్రిల్ 2026



## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

కడప, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2026,27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 10న జీవో యం.యస్ నెం. 43 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్ తెలిపారని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు,వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (EHS) తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని ఆయన వివరించారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత జీవో ఎం ఎస్ 43 ఉత్తర్వుల ప్రకారం..2026 ఏప్రిల్ 01 నుండి అమలు లోకి వచ్చే విధంగా, ప్రస్తుత నిబంధనల మరియు మార్గదర్శకాలతోనే ఈ పథకాన్ని కొనసాగించుకున్నట్లు ఉత్తర్వుల్లో కలదని,జిల్లా లోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన అక్రిడిటెషన్ జర్నలిస్టులు,ఫ్రీ లాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు రూ.1250 లు చెల్లించి 31.03.2027 వరకు లబ్ధి పొందవలసిందిగా తెలపడమైనది.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



కడప ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన జీవనం సాగించేలా చూడాలని మంత్రి సవిత సూచించారు.

### ఖాజీపేటలో ప్రేమ ఉన్మాది

# ఘాతకం

- నోటిలో గుడ్డలు కుక్కి...దారుణంగా గొంతు కోసి... హత్య
- నిందితున్ని ఎన్ కౌంటర్ చేయాలి.. లేదా అప్పగించాలి..
- నాలుగు గంటలపాటు జాతీయ రహదారి దిగ్బంధం



కూతురు మరణంతో రోధిస్తున్నస్తున్న కీర్తన తల్లి



కాజీపేట కొత్త కొట్టాలలో అమ్మాయిని గొంతుకోయడంతో ఆసుపత్రికి తీసుకు వెలుతున్న దృశ్యం

రాజంపేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రేమికుడు ఉన్మాదిగా మారాడు. ఘాతుకానికి పాల్పడ్డాడు. తనకు దక్కని ప్రేమ ఎవరికో దక్కుతుందని కసాయిగా మారాడు. కిరాతకంగా ప్రవర్తించాడు. నోటిలో గుడ్డలు కుక్కి ...గొంతు కోసి పరారు కాలేదు. దర్జాగా ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకున్నాడు. ఈ దారుణ ఉన్మాద ఘటన మండల కేంద్రమైన కాజీపేటలో జరిగింది. ఖాజీపేట అగ్రహారంలో కీర్తన కుటుంబం నివసిస్తోంది. శుక్రవారం తల్లిదండ్రులు పనులకు వెళ్లారు. ఉదయం 10 గంటల వరకు ఇంట్లోనే ఉన్నారు. ఆ తర్వాత సెలవులు కావడంతో కీర్తన ఒకటి ఇంట్లో ఉంది. కాజీపేట మోడల్ హైస్కూల్లో ఇటీవలే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు కీర్తన రాసింది. ఒకటే కుమార్తె కావడంతో అల్లారుముద్దుగా పెంచారు. కాజీపేటలోని ఆంజనేయ కొట్టాలలో నివాసం ఉంటున్న వెంకటేష్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కీర్తనను ప్రేమ పేరుతో గత కొంతకాలంగా వెంటపడుతున్నాడు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కూడా. అయితే వెంకటేష్ ప్రవర్తన తల్లిదండ్రులకు నచ్చలేదు. ఒకటే కుమార్తె కావడంతో

3వ పేజీలో



నిందితుడు వెంకటేష్



హత్యకు గురైన కీర్తన



జాతీయ రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు

### అధికారుల చుట్టూ తిరిగాం ...

## మీరైనా సమస్య పరిష్కరించండి

### ప్రజా దర్బారులో జగన్ రాజుకు మహిళల మొర



సమస్యలు పరిష్కరించాలని జగన్మోహన్ రాజుకు వినతి అందజేస్తున్న మహిళలు

రాజంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

సమస్యల ప్రకాష్ పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. కనీసం మీరైనా ఆలకించి సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు మహిళలు టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజును కోరారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో జగన్ మోహన్ రాజు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కొన్ని సమస్యలపై నేరుగా జగన్మోహన్ రాజు సమితి అధికారులకు ఫోన్ పరిష్కరించాలని కోరారు.సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని,ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడం లక్ష్యమని సూచించారు. ప్రధానంగా మహిళలు ,త్రాగునీరు,విద్యుత్,రోడ్లు,పింఛన్లు,భూ వివాదాలు వంటి అంశాలపై వచ్చారని తెలిపారు. ఈ ఫిర్యాదులకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వచ్చినప్పుడు వాస్తవాలను వివరించాలని, అధికారులు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. అధికారుల పనితీరు బట్టి ప్రభుత్వ ప్రతిష్ట ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. కార్యాలయాలకు ప్రజలను తిప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం

### కీర్తన హత్యపై విచారించిన జిల్లా ఎస్పీ

### నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు



హత్యకు గురైన కీర్తన తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్పీషెల్కే నచికేత్ విశ్వనాథ్

రాజంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కడప జిల్లా ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన జీవనం సాగించేలా చూడాలని మంత్రి సవిత సూచించారు.

#### హత్యకు పాల్పడ్డ దోషికి కఠిన శిక్ష పడేలా చర్యలు

ఖాజీపేటలో హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులకు జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని జిల్లా ఎస్.పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్.పీని హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులు కలిసి తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పీని కలిసి కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాలిక తల్లిదండ్రులను ఓదార్చారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ వారికి హామీ ఇచ్చారు.

## వాడి వేడిగా మున్సిపల్ పాలకవర్గ సమావేశం

### బకాయిల వసూళ్లకు వెళితే బండబూతులు తిట్టారు

### పోలీస్ కేసు ఎందుకు పెట్టలేదని కౌన్సిలర్ల నిలదీత

### 12 రోజుల దినసరి సంత వసూళ్ళు ఏమయ్యాయి?



అధికారులు నిలుస్తున్న కౌన్సిలర్లు సూరి, నవీన్, రాముయాదవ్

రాజంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రాజంపేట మున్సిపల్ పాలకవర్గ సమావేశం శుక్రవారం వాడి వేడిగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిపాల్గొన్నారు. గత పాలకవర్గ సమావేశంలో మున్సిపాలిటీలో బకాయిలు 30 లక్షలు పైబడి పేరుకుపోయాయని, వసూళ్లకు చర్యలు తీసుకోవాలని తీర్మానించామని, ఆ విషయం ఏమైందని మున్సిపల్ కౌన్సిలర్లు రమణారెడ్డి, సూరి, కో ఆప్షన్ సభ్యుడు రాము యాదవ్ ప్రశ్నించారు. బకాయిల వసూళ్లకు మున్సిపల్ గదులకు తాళాలు వేసి వచ్చామని, అయితే ఓ నాయకుడు ఫోన్ చేసి బండ బూతులు తిట్టడంతో మరల తాళాలు తెరిచామని మున్సిపల్ మేనేజర్, ఆర్ ఐ చెప్పారు. మీరెందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. ఒకసారి తాళం వేసిన తర్వాత మరల ఎలా తెలుస్తారని నిలదీశారు. దీంతో మేనేజర్ ,ఆర్ఐ నోరు మెదపలేదు. మరోవైపు దినసరి సొంత మార్కెట్ గేట్ వసూళ్లకు మరలా టెండర్లు పిలిచేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. మరోవైపు వచ్చే టెండర్లలో ఆయన గెజిట్ ప్రకారం గేట్ వసూలు చేయాలని, లేదంటే ఇదే సమస్య పునరావృతం అవుతుందని కొందరు కౌన్సిలర్లు గుర్తు చేశారు. ఎట్టి బస్సుల్లోనూ మరోసారి ప్రజలకు అన్యాయం జరిగేలా ఉండకూడదని స్పష్టం చేశారు. సంత మార్కెట్ కాంట్రాక్టర్ గేట్ వసూళ్లు చేయకుండా తప్పకుండా తర్వాత 12 రోజుల నుంచి ఎంత వసూలు చేశారని కౌన్సిలర్ నవీన్ ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టే వారిపై ఉపేక్షి ంచాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ వారైనా బకాయిలు చెల్లించాల్సిందని స్పష్టం చేశారు. అందుకు చట్ట రీత్యా తీసుకోవాల్సిన చర్యలపై ముందుకు పోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మల్లెల మసీదు సమస్యపై స్పందించిన బీటెక్ రవి

#### హైవే విస్తరణలో మసీదుకు ఆటంకం

#### మైనార్టీలకు అండగా నిలుస్తానని బీటెక్ హామీ



మైనార్టీ సోదరులతో మాట్లాడుతున్న బిటెక్ రవి

పులివెందుల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :


నియోజకవర్గం తొండూరు మండలం మల్లెల గ్రామంలో హైవే రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా స్థానిక మసీదుకు ఆటంకం కలగడంపై మైనార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ విషయాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చేరుకున్న బీటెక్ రవి, మసీదును క్షేత్రస్థాయిలో పరిశీలించి మైనార్టీ సోదరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతపరమైన కట్టడాల పట్ల గౌరవం అత్యంత ముఖ్యమని, భక్తుల మనోభావాలు దెబ్బతిన కుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సంబంధిత హైవే కాంట్రాక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడిన ఆయన, మసీదుకు ఎటువంటి నష్టం కలగకుండా లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశాలపై చర్చించారు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.బీటెక్ రవి తక్షణ స్పందనపై మల్లెల గ్రామ మైనార్టీ పెద్దలు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చింతకుంట నాగిరెడ్డి, తొండూరు మండల సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి, శివ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీలలితా పరమేశ్వరి అమ్మవారు

## పుణ విగ్రహాం ప్రతిష్ట మహోత్సవం

బద్వేల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర్గం బి, కోడూరు మండలం నరసింహపురం గ్రామంలో శ్రీ లలిత దేవి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం వేద పండితులు కనుమల్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి శ్రీ వెంకట గణేష్ ట్రేడర్స్ తులసి నాగరాజా లలిత కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు నిర్మాణానికి కృషి చేశారు అలాగే వారితోపాటు ప్రజల పల్లె రామసుబ్బారెడ్డి డి ఈ సాధన రాజగోపాల్ రెడ్డి నారాయణరెడ్డి, ఎస్ఆర్ఎంబి లాడ్జి అధినేత రాచపూడి దిలీప్ గుప్తా మరియు పలువురు దాతల సహకారంతో ఆలయ పుణ నిర్మాణం విగ్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త ఎడవల్లి గుంయ్య మరియు పలువురు గ్రామ పెద్దలు తెలిపారు, శుక్రవారం జరిగిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోప సెక్రెటరీ సి,వి నాగేశ్వరరావు, తులసి కౌశిక్, రమణ మరియు పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ నిర్వాహకులు మరియు వేద పండితులు సత్యనారాయణ శర్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రత్యేక ప్రసాదాలను వారికి అందజేశారు, అలాగే ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వివిధ రకాల ప్రత్యేక హోమాలు విషెస్ పూజలలో గ్రామంలోని పలువురు పాల్గొని తమ భక్తీని చాటుకుని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు, అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన పలువురు దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు కమిటీ సభ్యులు వేద పండితులు పాల్గొన్నారు.





### అశ్వవాహనం లో రామలింగేశ్వర

## స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని పెన్నా నది తీరాన, సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అశ్వవాహనం నిర్వహించారు. ముందుగా ఉదయం ఆలయ మూలవిరాట్టులకు అభిషేకాలు, హోమం, కలశ పూజ జరిగాయి. అనంతరం అశ్వవాహనం, వసంతోత్సవం, బండ లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పలు జతల ఎడ్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఖాజీపేటలో ప్రేమ ఉన్మాది ఘాతకం

అల్లారుముద్దుగా పెంచారు. ఈ విషయం తెలుసుకుని వెంకటేష్ క్రూరంగా మారాడు. కీర్తనకు పెళ్లి చేయాలని తల్లిదండ్రులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏమి జరిగిందో తెలియదు. కీర్తన ఇంట్లో ఒకటే ఉందని తెలుసుకున్న వెంకటేష్ మరొక స్నేహితుడితో కలిసి వచ్చినట్లు సమాచారం. కీర్తన గొంతు కోసి అరవకుండా శబ్దం బయటికి రాకుండా నోట్లు గుడ్డలు కుక్కాడు. ఇక్కడి నుంచి పరారయ్యాడు. జరిగిన సంఘట ఒకటిన్నర గంట తర్వాత కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చారు. ఇంట్లో కొన ఊపిరి తో ఉన్న కీర్తనను చూసి విలపించారు. కీర్తన శరీరంపై ఉన్న దుస్తులన్నీ రక్తమోడాయి. ఎవరు గొంతు కోశారని ప్రశ్నించగా వెంకటేష్ పేరు చెప్పింది. వెంటనే కీర్తనను కడప రిమ్స్ కు తరలించేందుకు బయలుదేరారు. మార్గమధ్యంలోనే కన్ను మూసింది. ఈ విషయం తెలియడంతో అగ్రహారం వద్ద కీర్తన బంధువులు, పక్కనున్న వారు కోపోద్రిక్తులయ్యారు. హత్యకు బదులు తీసుకోవాల్సిందేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయాలని కడప కర్నూల్ జాతి రహదారిపై బైఠాయించారు. నాలుగు గంటల పాటు రోడ్డు దిగ్బంధనం చేయడంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. నిందితున్ని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు ఎంత చెప్పినా వినలేదు. వెంటనే డిఎస్పి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకున్నామని కఠిన చర్యలు తీసుకుంటామని ,న్యాయం చేస్తామని, హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కీర్తనను గొంతు కోసిన సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. ఇలాంటి దారుణ సంఘటన ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలో జరగలేదు. ప్రేమ పేరుతో ఉన్మాద చర్యలు ఇటీవల కాలంలో ఫ్యాషన్ గా మారాయి. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మరో మారు ప్రేమ పేరుతో అమ్మాయిలపై దాడులు చేసే ఉన్మాద సంఘటనలకు ప్రభుత్వం తీసుకునే చర్యలు కఠినంగా లేకపోతే ఇలాంటి సంఘటన పునరావృతం అయ్యే ప్రమాదం ఉంది.

# వైభవంగా సీతమ్మ అమ్మవారికి వడిబియ్యం

**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలిసిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వల్లం కొండు సత్యనారాయణ మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది, అలాగే ఆలయ ప్రాంగణంలో విష్ణు సహస్రనామ పారాయణం మహిళలచే నిర్వహించారు అనంతరం సీతమ్మవారికి 13వ రోజు మహిళలు అందరు కలిసి ఒడిబియ్యం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు,పట్టణంలో సీతమ్మ తల్లికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించాలనుకున్నవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని వారు తెలిపారు, ఆలయానికి 500 రూపాయలు చెల్లిస్తే ఒడిబియ్యం ఒకరోజు సీతమ్మ వారికి నిర్వహిస్తామన్నారు, వివరాలకు 9347342019, 2 .9492413185, 3.9440592674, నెంబర్లను సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తులసి సుబ్రహ్మణ్యం మరియు పలువురు మహిళలు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



## నిరంతరం ప్రజా సేవలోనే కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

నిరంతరం ప్రజాసేవకే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గత ప్రభుత్వ నిరక్ష్యం వల్ల రెవెన్యూ పరంగా భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన సిసి రోడ్ల నిర్మాణం మరియు వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పారదర్శక పాలనతో ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, నిరంతరం ప్రజల కోసమే మన ప్రభుత్వం పనిచేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి ఎస్ ముక్తియార్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, బచ్చల ప్రతాప్, మాజీ కౌన్సిలర్ జిలాన్, కట్టమీది రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరి రెడ్డి, జనసేన సుంకర మురళీ, జనసేన మంచి శివకుమార్,వరెవెన్యూ,పంచాయతీ రాజ్,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



# పులివెందులలో ప్రజా సమస్యల పర్వతం

**పులివెందుల ఏప్రిల్ 10 ప్రభాత వార్త :**

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల మునిసి పాలిటీ పరిధిలో పలు ప్రజా సమస్యలు పరిష్కారం లేకుండా కొనసాగుతు న్నాయని మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పి. నారాయణకి వినతిపత్రం సమర్పించారు. మునిసిపాలిటీలోని 33వ వార్డులో సుమారు 20 సంవత్సరాలుగా గృహ యజమానులు ఇంటి పన్నులు క్రమంగా చెల్లిస్తున్నప్పటికీ, పన్ను రసీదుల్లో యజమాని పేరుకు బదులుగా "ది హోల్డర్ ఆఫ్ ద ప్రెమిసెస్ " అని నమోదవు తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వీకర్ సెక్షన్ లేఔట్లో భాగంగా ఉన్న ఈ ఇళ్లకు రిజిస్టర్డ్ పత్రాలు లేకపోవడం తో యజమాని పేర్లు నమోదు కావడంలో ఇబ్బందులు తలెత్తుతు న్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా, 32వ వార్డులో పలు అభివృద్ధి పనులు గత ప్రభుత్వ కాలంలో అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆయన వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 70 శాతం పూర్తయ్యి, మిగతా 30 శాతం నిలిచిపోయినట్లు తెలిపారు. ఈ పనుల కారణంగా రోడ్లు పగులకొట్టి అలాగే వదిలేయ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే 32, 33 వార్డులను కలిపే లింక్ రోడ్ నిర్మాణం పూర్తికాకపోవడం, పార్క్లో కాంక్రీట్ పనులు నిలిచిపోవ డం, తాగునీటి పైప్లైన్ పనులు 85 శాతం వద్దే ఆగిపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్లో ఉన్న పనులకు తగిన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, అలాగే పన్ను రసీదుల్లో గృహ యజమా నుల పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ని ఆయన కోరారు. పులివెం దుల మునిసిపాలిటీలో పెండింగ్ పనులు, పరిపాలనా లోపాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశిస్తున్నారనీ మంత్రికి తెలిపారు. మున్సిపల్ సమస్యల పై అధికారులతో నివేదికలు తెప్పించి వాటిని త్వరిత గతిన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటా అని మంత్రి నారాయణ హామీ ఇచ్చినట్లు మద్దూరి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఓబులరెడ్డి యాదవ్,జగన్ మోహన్ రెడ్డి , యేసు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి సమస్యల గురించి వివరిస్తున్న మద్దూరి వెంకట్రామిరెడ్డి



మంత్రితో మద్దూరి టీడీపీ నాయకులు

## చలివేంద్రం ఏర్పాటు



**దువ్వూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో వచ్చి పోయే ప్రయాణికుల కొరకు శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ రా మయ్య, బాలకృష్ణారెడ్డి తదితరులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాల కొరకు వివిధ ప్రాంతాల నుండి ఈ ప్రాంతానికి ఎక్కువ మంది ప్రజలు వస్తుంటారని, మంచి సేవా కార్యక్రమం అయినందున దీనిని ఏర్పాటు చేశామన్నారు.

## ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : గువ్వల



అభివృద్ధి కార్యక్రమాల్లో గువ్వల రమేష్‌రెడ్డి

**చౌడేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)అన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న రాహుకాలాభిషేకంలో ఆయన పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంకితం చేసారు. దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్‌కాలనీలో దశాబ్దాల తరబడి నెలకొనివున్న మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు వేయించి శుద్ధజల యంత్రాన్ని ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మేకలవారిపల్లి ఉన్నతపాఠశాలలో రూ. 10లక్షలతో అదనపు భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. కూటమి ప్రభుత్వ రథసారథి సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిసిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరించారు. తేదేపా నాయకులు బోయకొండ సుబ్బు, సుజేన్‌రాజు, రెడ్డి, సోము, కుమార్‌రెడ్డి, హమీద్‌ఖాన్, రాధాకృష్ణ, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువకుల మధ్యన ఘర్షణ

# ఒకరు మృతి

**రాజుపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి యువకుల మధ్యన ఘర్షణ జరిగి బింగి మహేష్ (23)అనే యువకుడు కత్తిపోట్ల గురై మృతి చెందాడు. ఈ విషయమై ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఇద్దరి యువకుల మధ్యన జరిగిన ఘర్షణ ఈ హత్యకు దారి తీసినట్టు సమాచారం. బింగి చరణ్ అనే యువకుడు మృతుడు మహేష్ ను కత్తితో పొడవడంతో చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికేమృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగినది. ఈ విషయమై సిఐ నాగభూషణం సంఘటనా స్థలంలో పరిశీలించారు, గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎఇస్తిమా కార్యక్రమం విజయవంతానికి అధికారులు కృషి చేయాలి



**కలికిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

కలికిరి – వాల్మీకిపురం రోడ్డు మార్గంలో ఈ నెల 15, 16 తేదీల్లో జరగనున్న ఇస్తిమా కార్యక్రమాన్ని అధికారులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమానికి వచ్చే ముస్లిం సోదరులు, మత పెద్దలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలేంద్ర, వాల్మీకిపురం సీఐ రాఘవరెడ్డి, కలికిరి సీఐ అనిల్‌కుమార్, ముస్లిం సోదరులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కనికలమ్మ గోశాల రహదారి మరమ్మతులు చేపట్టండి

**తంబళ్లపల్లె ఏప్రిల్ 10 ప్రభాతవార్త ః**



మండలంలోని మర్రిమాకు లపల్లి పంచాయతీ పరిధిలోని కనికలమ్మ గోశాల రహదారిని మరమ్మతులు చేపట్టాలని బిజె పి మాజీ మండలాధ్యక్షుడు రామస్వామి రెడ్డి మండల పరి షత్ ఏవో థామస్ రాజాకు ఫిర్యాదు చేశాడు. మర్రిమా కులపల్లి ప్రధాన రహదారి నుండి సుమారు కిలోమీటర్ దూరంలోని గోశాలతో బాటు కనికలమ్మ ఆలయం ఉండడంతో ప్రతినిత్యం ఈ దారిన భక్తులు,వ్యవసాయ పనులకు రైతులు, కూలీలు, పశువులు, మూగజీవాలు వెళ్లే రహదారి గుంతల మయమై ద్విచక్ర వాహనాలు, పాదచారులు, ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని వెంటనే ఆ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## తంబళ్లపల్లెలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తంబళ్లపల్లె ఏప్రిల్ 10 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో శనివారం విద్యుత్ శాఖ కు సంబంధించి మరమ్మతు పనులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చేపడుతున్నామని ఈ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ సురేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. తంబళ్లపల్లెలోని ప్రజలు, వినియోగదారులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ అంతరాయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

## ఈనెల 12న ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు

**పెద్దమండెం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలకు 12వ తేదీ ఆదివారం 9 గంటలకు పరీక్షకు హాజరయ్యే విద్యా ర్థుల హాల్ టికెట్ పెన్నులు ప్యాడ్‌తో హాజరు కావాలన్నారు. పరీక్షలు 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక్ వీరార్జున తెలిపారు కావున విద్యార్థులు గంట ముందు పాఠశాలల్లోకి హాజరు కావాలన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ పరీక్షకు హాజరై పరీక్ష రాయాలని కోరారు ఇందులో ఉత్తీర్ణత పొందిన వారే కి ఆరవ తరగతిలోకి ప్రవేశం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## మినికి శ్రీభక్తాఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జమున సుబ్బారెడ్డి



**రామసముద్రం ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

రామసముద్రం మండలం మినికి గ్రామంలో కొలువైన శ్రీభక్తాఆంజనేయ స్వామి వారిని మినికి గ్రామపెద్దలు మినికి సుబ్బారెడ్డి, జమున కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు, శ్రీ భక్తాఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు కుల శేఖర్ బటర్, అనిల్ స్వామి, ఎంబాడి బాబు స్వామి వేద మంత్రాలతో ఆశీర్వాదాములతో దీవించారు, జమున సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయస్వామి వారి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో మండల,గ్రామ ప్రజలు ఉండాలని దేవుడిని కోరుకుంటున్నామన్నారు కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మినికి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జమున కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకున్నారు.


## తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**రామసముద్రం ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డివారిపల్లె గ్రామంలో శుక్రవారం చెంబకూరు పి హెచ్ సి డాక్టర్ జాహ్నవి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో సి హెచ్ వో ఉమాదేవి ఆధ్వర్యంలో 104 ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు రక్తపరీక్షలు, బీపీ, షుగర్, కీళ్ళనొప్పులు, జ్వరం వంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సి హెచ్ వో ఉమాదేవి మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇంటి పరిసరాల్లో ఆపశుభ్రంగా ఉంటే దోమలు ప్రభలతాయని దోమలు వల్ల చికెన్ గున్య, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయని, దోమలను లార్వా దశలోనే నిర్మూలించడం అత్యంత ముఖ్యమన్నారు. క్షయవ్యాధి లక్ష్మణాలు కలిగిన వారు ఎవ్వరైనా ఉంటే ప్రభుత్వ డాక్టర్ లను సంప్రదించాలని క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే పరీక్షలు చేసుకుని వాటి నివారణకు సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వ్యాధి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వో ఉమాదేవి, ఎ ఎన్ ఎం గీతా రాణి, ఆశాకార్యకర్తలు భానుప్రియ, లక్ష్మిదేవి, గౌతమి, డి ఈ వో సెల్వి, ప్రభు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## బోయకొండ గోశాలకు రూ. 30వేలు విరాళం



ఏకాంబరంకు నగదునందిస్తున్న దాతలు

**బోయకొండ(చౌడేపల్లి), ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

శక్తిక్షేత్రం బోయకొండ దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న గోశాలకు దాత రూ. 30వేలనందించాడు. చౌడేపల్లి మోటారువీధికి చెందిన శ్రీనివాసులు, సుమలతలు ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకారంబరం నగదునందించారు. వారిని సాదారంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం వేదమండపంలో అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించి సత్కరించారు. ఆయల అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి స్పందించాలి

**లక్కిరెడ్డిపల్లి: ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వివిధ రాజకీయ సభ లలో ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధ్యాయులు మరియు ఉద్యో గులు ఎదుర్కొంటున్న వివిధ ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలపై చాలాసార్లు స్పం దిస్తూ నేను ఒక ఉద్యోగస్తుని కొడుకుగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు మీద నిర్ణయం తీసుకుంటామని, ఉద్యోగస్తులకు పెండింగ్‌లో ఉన్న వివిధ డిఏ బకాయిలను విడుదల చేయిస్తానని, పిఆర్సి కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి,ఉద్యోగస్తులకు మెరుగైన ఐఆర్ ఇప్పిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన నేపథ్యంలో,ఇప్పుడు దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మౌనం వీడి,వెంటనే మెరుగైన ఐఆర్ ప్రకటించి,పిఆర్సి కమిషన్ వేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఉచిత వడుగుల కార్యక్రమానికి విశేష స్పందన

**పెద్దమండెం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

మండలంలోని మహమ్మద్ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో గత 30 సంవత్స రాలుగా ఉచితవడుగుల కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ మదనపల్లి మస్తాన్ గారిచే ప్రతి సంవత్సరం ఉచితవడుగుల కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు శుక్రవారం జరిగిన సుమారు 50 మంది పిల్లలకు వడుగుల కార్యక్రమం నిర్వహించి వారికి ఉచితంగా భోజనం కోడిగుడ్లు ఆట నెయ్యి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులకు డాక్టర్ మస్తాన్ త్వరగా మాన్పుకోవడానికి సలహాలు సూచనలు చేశారు. అవసరమైతే తనను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ కార్యకర్తలు ముస్లిం సోదరులు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.



# ఫ్రైడే డ్రైడే పాటించండి సీజనల్ వ్యాధులను తరిమికొట్టండి

తొండూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మదూరు గ్రామములో దోమల వ్యాప్తిని అరికట్టడానికి మరియు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తికి కారణం అయ్యే దోమలను లార్వా దశలోనే అరికట్టడానికి ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో నీటి నిల్వలను తొలగించాలని, ప్రతి శుక్రవారం మీ ఇంట్లో మరియు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న పాత నీటిని (తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, టైర్లు, కూలర్లు) పూర్తిగా పారబోసి, శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి అని, దోమల ఉత్పత్తిని అరికట్టాలి అంటే నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయి. కేవలం వారం రోజుల పాటు నీరు నిల్వ ఉన్నా దోమల వ్యాప్తి అధికమవుతుంది. పరిసరాల పరిశుభ్రత ద్వారా ఇంటి చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి అని, మురుగు కాలువల్లో నీరు నిలవకుండా జాగ్రత్త పడాలి. అని రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సతీష్ కుమార్, అశ్వని, కేశమ్మ, ఆశా కార్యకర్త రాజేశ్వరీ, అంగన్ వాడి కార్యకర్త మహేశ్వరీ పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నందలూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

మండలంలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని డి ఈ ఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ 33/11 ఎస్ ఎస్, నందలూరు సమీపములో ఉ న్నటువంటి చుట్టు ప్రక్క గ్రామాలు అయిన నాగిరెడ్డి పల్లె, అరవపల్లె, ఈదర పల్లె , అలాగే 33/11 కె వి ఎస్ ఎస్, పాటూరు పరిధిలో ఉన్న పరిధిలో ఉన్న పాటూరు, తోగురుపేట, కుమ్మరపల్లె, 33/11 కె వి ఎస్ ఎస్, ఎన్ టి పల్లె పరిధిలోని ఎన్ టి పల్లె, ఆడపూర్, లేబాకు,యల్లంరాజు పల్లె, 33/11 కె వి ఎస్ ఎస్, చెన్నైయ్యగారిపల్లె పరిధిలోని చిన్నయ్యగారిపల్లె, చింతల కుంట,33/11 కె వి ఎస్ ఎస్, చింతకాయలపల్లె పరిధిలోని చింతకాయలపల్లె, టీవీ పురం, కుంపినిపురం,పొత్తాపి మొదలగు చుట్టుప్రక్కల గ్రామాలకు వి ద్యుత్ అంతరాయము ఉంటుందని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## పోషకాలతో కూడిన

# ఆహారాన్ని తీసుకోవాలి

వీరపునాయునిపల్లి ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

అంగన్వాడీ సెంటర్ నందు HSNC మీటింగ్ నిర్వహించడం అయినది గర్భవతులు, బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లలు కు వారి తల్ల లకు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా ఆశానోడల అధికారి రవణమ్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యూట్రియన్స్ తో ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనదని అలాంటి పదార్థాలనే ఎక్కువగా ఆహారంగా తీసుకోవాలని ఆయన తెలిపారు అదేవిధంగా న్యూట్రియన్స్ వల్ల కలిగే లాభాలను వాటి ప్రయోజనం ప్రయోజనాలను వారికి వివరించారు అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడీ సెంటర్ నందు ఈనెల 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు అదేవిధంగా పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# శివానంద స్మరణం ఆహ్వానం



కడప ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

స్థానిక కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల (A) నందు స్వర్గీయ శ్రీ కందుల శివానంద రెడ్డి 77 వ జయంతి సందర్భంగా కళాశాల ఆవరణలో శివానంద స్మరణం వేడుకలకు అందర్నీ ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 8 నుండి 14 వరకు విద్యార్థులకు బైక్ స్టంట్స్, ఏ టీ వీ బైక్ రైడ్, స్లో బైక్ రేడ్స్ , టగ్ ఆఫ్ వార్, మరియు పిల్లలు విద్యార్థిని తల్లి తండ్రులను ఉత్సాహ పరిచే జెయింట్ వీల్ రైడ్, బ్రేక్ డాన్స్, స్కేరీ హౌస్ కూడా నిర్వహిస్తున్నట్టు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ప్రత్యేకంగా ఆకర్షణ అని తెలిపారు. అదనంగా యువతలో ఉత్సాహాన్ని పెంచే విధంగా ATV రేడ్స్ మరియు బైక్ స్టంట్స్ అబ్బురపరిచే AR/VR షోలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను, క్రీడా స్ఫూర్తిని మరియు సృజనాత్మక పెంపొందించడం లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కడప మరియు చుట్టుప్రక్కల ఊళ్ళలో నీ ప్రజలు ఈ సంబరాలలో మరియు వినోద కార్యక్రమాలను తిలకించి మీ స్నేహితులతో, కుటుంబ సభ్యులతో కలసి ఈ నెల 14 వరకు పాల్గొనవచ్చని తెలిపారు.

## గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు

# పెన్షనర్ల జీతాలు వెంటనే చెల్లించాలి

### గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పెన్షనర్ల సంఘాలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెన్షనర్స్‌కు జీతాలు మరియు పెన్షన్లు చెల్లించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మరియు పెన్షనర్ల సంఘాలు డిమాండ్ చేశాయి. ఫిబ్రవరి నెల నుండి ఇప్పటివరకు జీతాలు పెన్షన్లు చెల్లించడానికి ప్రభుత్వం సుమారుగా 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 38 కోట్ల రూపాయలు కేటాయించడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థలలో నిధుల కొరత ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు దీనితో ఉద్యోగులకు జీతాలు పెన్షన్లు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు నిధుల కొరత కారణంగా కడప జిల్లా గ్రంధాలయ సంస్థ పరిస్థితి రోజురోజుకి దిగజారి పోతున్నదని వాపోయారు మున్సిపాలిటీలు మరియు పంచాయతీల ద్వారా వసూలు చేసిన లైబ్రరీ నిధులు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ కు జమ కాకపోవడంతో నిధుల సమస్య ఏర్పడిందన్నారు 2024 25 మరియు 2025 26 సంవత్సరాల సంబంధించిన లెక్కల ప్రకారం కోట్ల రూపాయల లైబ్రరీస్ నిధులు విడుదల కాకుండా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో మున్సిపల్ మరియు మేజర్ పంచాయతీలు ప్రజల నుండి వసూలు చేసిన ఆస్తిపన్ను నుండి లైబ్రరీ సెస్ పన్ను రూపాయికి 8 పైసలు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసి ఉందన్నారు ఈ రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి చెల్లించవలసిన మొత్తం 10 కోట్ల 70 లక్షల రూపాయలు, పంచాయతీల ద్వారా రెండు కోట్ల 44 లక్ష రూపాయలు జిల్లా గ్రంథాల య సంస్థకు చెల్లించవలసి ఉందన్నారు స్థానిక సంస్థలు సకాలంలో లైబ్రరీ సెస్ చెల్లించకపోవడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఉన్నదని తెలిపారు లైబ్రరీ ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు పెన్షన్లు చెల్లించలేదన్నారు రిటైర్డ్ ఉద్యోగులకు రెండు సంవత్సరాలుగా బెనిఫిట్స్ అందడం లేదని వాపోయారు



ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నేపథ్యంలో నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు లైబ్రరీలలో అందుబాటులో లేవని తెలిపారు ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే లైబ్రరీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందని తెలిపారు తక్షణమే పెండింగ్లో ఉన్న లైబ్రరీ సెస్ నిధులను విడుదల చేయాలని ఉద్యోగులకు జీతాలు పెన్షన్లు చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందించాలని నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు మరియు పెన్షన్ల సంఘాల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ను కలిసి లైబ్రరీ సెస్ నిధులు తక్షణమే విడుదల చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి గ్రేడ్ వన్ లైబ్రరీ తిరుపతమ్మ ప్రతాపుడు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ, డ్రై డే పై అవగాహన



సుండుపల్లె, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

మండలంలోని రాయవరం పీహెచ్ సి పరిధి లోని చెరుకువాండ్లపల్లి నందు డాక్టర్ రూబీనా మరియు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వడ దెబ్బ మరియు ఫ్రై డే డ్రై డే పై అవగానా సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా మీకు దాహం వేయక పోయిన తగినంత నీరు తాగాలనియు, ప్రయాణం చేసేటప్పుడు మరియు బయటకు వెళ్ళేటపుడు నీళ్ల బాటిల్ తీసుకొని వెళ్ళాలనియు, వీలయనంత వరకు ఒ ఆర్ ఎస్ ద్రావణం తాగాలి మరియు నిమ్మ రసం, మజ్జిగ, పండ్ల రసాలు తాగాలని, బయటకు వెళ్లే టపుడు వదులు గా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలి. బయట కు వెళ్లే టపుడు గొడుగు లేదా టవల్ తీసుకొని వెళ్ళవలెను. ఎక్కువగా శిశువులు, గర్భవతులు, బయట పని చేసే వాళ్ళు. వడ దెబ్బకు గురి అయ్యేఅవకాశం ఉంది. వడ దెబ్బ తగిలిన వ్యక్తి లో వికారం లేదా వాంతులు తల నొప్పి విపరీతంగా దాహం వేయడం. వేగా వంతంగా శ్వాస మరియు గుండె కొట్టుకోవడం. శరీర ఉష్ణో గ్రత 40 ఉంటుంది.ఈ లక్షణలు ఉన్నవాళ్లను వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకొని వెళ్ళాలి. తరువాత ఉత్తమ వైద్యము హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళాలి. ప్రతి శుక్రవారం ఇంటి లోని పాత్రలు కడిగి అరపెట్టుకొని నీరు పట్టుకోవాలి ఇలా చేయడం వలన దోమలు పెరగవని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఇలా చేస్తే జ్వరాలు వచ్చే అవకాశం ఉండదు అని తెలియజేసారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఒ వీర నారాయణ,ఎఎన్ఎం మెహరన్ బీ, అమరావతి హెల్త్ అసిస్టెంట్ గంగాధర, రహంతుల్లా పాల్గొన్నారు.

## శ్రీ నలంద పాఠశాలలో

# ఏఐ ద్వారా విద్యా బోధన



సిద్ధవటం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

శ్రీ నలంద పాఠశాల యందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎల్.ఈ.డి ప్యానల్ ద్వారా 2026, 27 విద్యా సంవత్సరం నుండి ఆధునిక విద్యా బోధన జరుగుతుందని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ విచ్చేసి ఏఐ,ఎల్.ఈ.డి ప్యానల్ ను ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల తరగతి గదిలో ఎల్ఈడి ప్యానెల్స్ వలన స్పష్టమైన బోధన, అలాగే చిత్రాలు, వీడియోలు చూపించడం వల్ల పిల్లలకు పాఠాలు సులభంగా అర్థమవుతాయన్నారు పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ 2026, 27 విద్యా సంవత్సరం నుండి సాధారణ ఫీజులతో ఏఐ టెక్నాలజీ ద్వారా విద్యను అభ్యసిస్తూ ఒక పాఠ్యాంశంగా కూడా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. కావున ఈ విషయాన్ని తల్లిదండ్రులు అందరు కూడా గమనించి మీ పిల్లల విద్యాభివృద్ధి కొరకు తోడ్పడగలరని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాబు, శివ, పిలిపి రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - రితేష్





బద్వేలు ,ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం విశేష స్పందన పొందింది. ఈ కార్యక్రమం బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కె. రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో జరిగింది. నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను వినిపించారు. ముఖ్యంగా సాగునీరు, తాగునీరు, పెన్షన్లు, రేషన్, రహదారులు, విద్యుత్ సమస్యలు మరియు ఇతర వ్యక్తిగత ఇబ్బందులపై వినతిపత్రాలను సమర్పించారు. ప్రజల సమస్యలను రితేష్ రెడ్డి స్వయంగా స్వీకరించి ఒక్కొక్కరిని ఓపికగా విని, వాటి పరిష్కారంపై దృష్టి సారించారు. వినతులు పరిశీలించిన అనంతరం కొన్ని అత్యవసర అంశాలపై సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సమస్యకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన బాధ్యత అని, ప్రజలకు అందుబాటులో ఉండడం నాయకుల ధర్మమని అన్నారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పైస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు చురుకుగా పాల్గొని అర్జీల సేకరణలో సహకరించారు.

## బిడ్డ సరైన ఎదుగుదలకు

# ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ జె.ప్రశాంతి,



మైదుకూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

ఏప్రిల్ నెలలో 9 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు జరిగే 8వ విడత పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 4 అంగన్వాడీ కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జె.ప్రశాంతి మాట్లాడుతూ బిడ్డ జీవితంలో మొదటి 1000 రోజులు ఎంత ప్రాముఖ్యమో, ఆ సమయంలో బిడ్డ సరైన ఎదుగుదలకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా కుటుంబం లో మహిళ మొదటగా భోజనం చేయాలి లేదంటె అందరితో కలిసి తినడం అలవాటు చేసుకోవాలి అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.02 సంవత్సరాల వయసు లో పిల్లలకు 80 అభివృద్ధి చెందుతుంది కనుక ఆ సమయంలో పిల్లలకు ఫోన్‌లు మరియు టీవీ లు దూరంగా ఉంచి పిల్లలతో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు ఆట పాటలతో ఎక్కువ సమయం గడిపి వారి మెదడు, శారీరక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త, గర్భవతులు, బాలింతలు, తల్లులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరను సంతోషంగా జరుపుకోండి

### గ్రామ పెద్దలకు సిఐ విశ్వనాథ్ రెడ్డి కౌన్సిలింగ్



యర్రగుంట్ల :మార్చు 9 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించబోతున్న గంగమ్మ జాతర గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా జరుపుకోవాలని యర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ జాతరలో ఎలాంటి గొడవలు ఘర్షణలు చేసుకోకుండా అందరూ భక్తి భావముతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వారిని జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళి తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జగన్ మావిగన్ ప్రతిపాదనపై హర్షిస్తున్న మేధావులు ప్రజలు

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదనపై రాష్ట్రంలోని మేధావులు ప్రజలు వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రతిపాదించిన మావిగన్ రాజధానికి మద్దతు ఇచ్చే వారిపై నచ్చక చంద్రబాబు జగన్ ను జోకర్ గా చిత్రీకరిస్తున్నారని వైయస్ జగన్ జోకర్ కాదని రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడే ఒక మెంటార్ అని కొనియాడారు దేవతల రాజధాని అంటూ గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు వందేళ్లయిన అమరావతి రాజధాని కట్టగలుగుతారా అని నిలదీశారు పవన్ కళ్యాణ్ సనాతని ప్యాకేజ్ షర్మిలమ్మ చిలక పలుకులు పచ్చ పత్రికల రోత రాతలు చంద్రబాబుకు మద్దతు పలుకుతూ జగన్ మరియు వారి కుటుంబ సభ్యులపై వైసిపి నాయకులపై మహిళలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు షర్మిలమ్మ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజా సమస్యలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు చిలకలకు ఏ విధంగా ట్రైనింగ్ ఇచ్చి జోష్యం చెప్పిస్తాడో అలా చంద్రబాబు అవసరం వచ్చినప్పుడు షర్మిలమ్మ తో చిలక పలుకులు పలికిస్తాడని విమర్శించారు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు షర్మిలమ్మ పట్టించుకోవడంలేదని దానిపై ప్రజా పోరాటం చేయడం లేదని ఘాటుగా విమర్శించారు కుటుంబానికి అవమానం చేసిన కాంగ్రెస్ పార్టీలో అధ్యక్ష పదవి తీసుకోవడం సబబేనా అని ప్రశ్నించారు ఒక కులం పార్టీ ఉద్దరిద్దరితోటను అమరావతి నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు జగన్ బిజెపి దత్తపుత్రుడైతే ఎన్నికల్లో ఎందుకు ఓడిపోతామని ప్రశ్నించారు అన్ని పార్టీల మద్దతు తీసుకొని ఎలక్షన్ బడిలో నిలిచిందని అయితే వైసిపి మాత్రం ఎవరి మద్దతు లేకుండా ఒంటరి పోరాటం చేశామన్నారు.




# రాష్ట్ర చైర్మన్‌తో డైరెక్టర్ల సమావేశం

సిద్ధవటం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని, పార్వతి పురం గ్రామంలో తన నివాసంలో శుక్రవారం రాష్ట్ర డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ల వ్యవస్థ బలపడే విధంగా సీఎం కృషి పట్టుదల మరవలేని విషయమని తెలిపారు రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగూర్ మీరా తో 15 మంది రాష్ట్ర డైరెక్టర్ల సమావేశం గురువారం విజయవాడలో తన నివాసంలో ఏర్పాటుచేసి కార్పొరేషన్ సంబంధించి పలు అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పలు అంశాలు చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దూదేకుల సంక్షేమ అభివృద్ధికి ఆయన చేసిన కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపామని నూర్ భాషా అండ్ దూదేకుల కార్పొరేషన్ ను రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఫైనాన్స్ కార్పొరేషన్ గా మార్పిడి పట్ల దూదేకుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపామని తెలిపారు.



# సోలార్ ప్యానల్‌ను ప్రారంభించిన విద్యుత్ శాఖ ఎస్సీ

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

నియోజకవర్గం గోపవరం మండలం ఎస్సీ కాలనీలో శనివారం ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ సోమ శ్రీనివాసులు చేతుల మీదుగా సోలార్ ప్యానల్స్‌ను ప్రారంభించారు, ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్సీ సోమా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ ఎస్టీ కాలనీలో పేద కుటుంబాలకు విద్యుత్ బారంతో ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ పథ్నక సమన్వయంతో ఉచిత సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, బద్వేల్ నియోజకవర్గం గోపవరంలో మండలం ఎస్సీ కాలనీలో మొట్టమొదటిసారిగా సోలార్ ప్యానల్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు, అట్లూరు మండలం 95, బద్వేల్ టౌన్ 50, గోపవరం మండలం 121, కలసపాడు మండలం 50, పోరుమామిళ్ల మండలం 193, కాశీనాయన మండలం 100, బి,కోడూరు మండలం 87 మొత్తం 696 కుటుంబాలకు సోలార్ ప్యానల్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతున్నదన్నారు, ఈ పథకం ద్వారా ఎస్సీ కాలనీలోని పేద కుటుంబాలకు కరెంటు బిల్లు నుంచి విముక్తి లభిస్తుంది అన్నారు, పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు, కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గ స్థాయిలో ప్రజలు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం కులాయప్ప అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్,సోలార్ కాంట్రాక్టర్ గిరీష్ మరియు పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

పులివెందుల ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. శుక్రవారం సింహాద్రిపురంలో తన స్వగృహంలో నిర్వహించి న 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా నియోజకవ ర్గంలోని పలు గ్రామాల నుంచి పె ద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను రవి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని ఓపికగా విన్న ఆయన, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబా టులో ఉంటానని, వారి సమస్యలు పరిష్కరించే వరకు కృషి చేస్తానని బీటెక్ రవి హామీ ఇచ్చారు. కూటమి ప్రభు త్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని స్థానికులు



ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న బిటెక్ రవి